క్లుప్తంగా

31న రచయిత్రి పద్మకు పురస్కార ప్రదానం

గన్‌ఫౌండ్రీ: సుశీల నారాయణరెడ్డి ట్రస్ట్, రసమయి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 31న ప్రముఖ రచయిత్రి కుప్పిలి పద్మకు సుశీల నారాయణరెడ్డి సాహితీ పురస్కారాన్ని రవీంద్ర భారతిలో ప్రదానం చేయనున్నట్లు రసమయి వ్యవస్థాపకుడు ఎంకే.రాము బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సుబ్బిరామిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కెవీ రమణాచారితో పాటు పలువురు ప్రముఖులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ప్రారంభం

గోల్కొండ: కార్వాన్ బాంజవాడిలోని ప్రాచీన శివాలయంలో నేడు ఆంజనేయస్వామి విగ్రహం, శివలింగం ప్రతిష్టాపన కోసం శంకుస్థాపన చేస్తున్నట్లు ఆలయ ప్రతినిధి వి.కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా నేడు ఉదయం 10.16 గంటలకు పూజా కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ జంట దేవాలయాల పునర్‌నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.

రేపు మేడసాని మోహన్‌కు కనకాభిషేకం

గన్‌ఫౌండ్రీ: వంశీ ఇంటర్నేషనల్, శుభోదయం గ్రూప్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27న రవీంద్రభారతిలో మహాపంచ సహస్ర అవధాని డాక్టర్ మేడసాని మోహన్‌కు కనకాభిషేకం చేస్తున్నట్లు వంశీ సంస్థ వ్యవస్థాపకుడు వంశీరామరాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మాజీ మంత్రి టి.సుబ్బిరామిరెడ్డి, పద్మభూషణ్ డాక్టర్ వరప్రసాదరెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారని చెప్పారు. ఈ సందర్భంగా అష్టావధానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు



ప్రశంసాపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

చాంద్రాయణగుట్ట: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు చిత్ర లేఖన పోటీలు దోహదపడతాయని బార్కాస్ సీఆర్‌పీఎఫ్ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ జీపీడీ క్రిస్టి అన్నారు. పరాక్రమ్ దివస్‌ను పురస్కరించుకొని భారత విద్యా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ప్రధానమంత్రి రాసిన పుస్తకాన్ని అంశంగా కేటాయించారు. అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు జయన్న, వై.నాగేశ్వర్‌రావు, ప్రభాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి



గీతాలను ఆలపిస్తున్న గాయకులు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అవని ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రవీంద్రభారతిలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు విజయ అధ్యక్షతన నిర్వహించిన సంగీత విభావరి ఆహుతులను అలరించింది. కార్యక్రమంలో పలువురు గాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్



మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న కన్వీనర్ సుఖేష్‌రెడ్డి, ఫైర్ అధికారులు

అబిడ్స్: ఎగ్జిబిషన్‌లో ఫైర్ అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఎగ్జిబిషన్ ఫైర్ డిజాస్టర్ కన్వీనర్ ఆర్.సుఖేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. సందర్శకులకు, స్టాల్స్ నిర్వాహకులకు అవగాహన కల్పించారు.

ఘనంగా ఓటర్స్ డే

- ఓటు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించిన ప్రజాప్రతినిధులు
- అర్హులందరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచన



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే పాషా ఖాద్రీ



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ఓటర్ దినోత్సవంలో పాల్గొన్న శ్రీనివాస్‌యాదవ్

యాకుత్‌పురా: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని యాకుత్‌పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం యాకుత్‌పురా రెయిన్‌బజార్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించి సీనియర్, నూతన ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో రెయిన్‌బజార్ కార్పొరేటర్ మహ్మద్ వసీవుద్దీన్, జీహెచ్‌ఎంసీ సంతోష్‌నగర్ సర్కిల్ డీసీ అలివేలు మంగతాయారు, యూసీడీ డీపీఓ రత్నమ్మ, బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

బీసీ సాధికారత భవన్‌లో..

సుల్తాన్‌బజార్: సామాజిక న్యాయం ఓటు ద్వారానే సాధ్యమని ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బీసీ సాధికారత భవన్‌లో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించారు. శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. ఓటు ప్రజల తలరాత మారుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటు వేయాలని సూచించారు. లాస్య ఇన్ఫోటెక్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్యే ముచెచందర్‌కు ప్రజాస్వామ్య పరిరక్షణ సేవ అవార్డు అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీసీ డాకునాయక్, గోపీబోయ, నగేష్‌ముదిరాజ్, నర్సిస్వామి, కృష్ణయాదవ్, నగేష్, జగదీష్‌యాదవ్, శ్రీదేవి, వెంకట్‌స్వామి పాల్గొన్నారు.

బహదూర్‌పురాలో..

దూద్‌బౌలి: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ లిస్టులో పేరు నమోదు చేసుకోవాలని టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ సభ్యుడు పులిపాటి రాజేశ్‌కుమార్ (రాహుల్) సూచించారు. బుధవారం రాజేశ్ ఆధ్వర్యంలో బహదూర్‌పురాలో ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన యువకులకు ఓటు హక్కు కల్పించిన స్వర్గీయ రాజీవ్ గాంధీని స్మరించుకుంటూ దూద్‌బౌలి బొందలగూడలోని జూపిటర్ మిషన్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులు, స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సూపర్‌వైజర్ గంటి రమేశ్, బీఎల్‌ఓలు మధుర, నీలావతి, మనీష్, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

సిటీ కాలేజీలో ర్యాలీ..

చార్మినార్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సిటీ కాలేజీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఓటు వినియోగం, ప్రజాస్వామ్యం పట్ల ఓటర్లను చైతన్యపరిచేందుకు జాతీయ జెండాతో కాలేజీ నుంచి గోషామహల్ భగత్‌సింగ్ విగ్రహం వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాలభాస్కర్, లయన్ హైదర్ అలీ, లయన్ మునావర్ హుస్సేన్, లయన్ అఫ్జాన్ ఖాద్రీ, లయన్ సిద్దిఖీ, సిటీ కాలేజీ లియో క్లబ్ ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ తిరుపతి, ఎన్‌సీసీ కెప్టెన్ కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ పీఓస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నెల రోజుల్లో నాలా నిర్మాణం పూర్తి చేస్తాం



గోషామహల్ చాక్నావాడి నాలాను సందర్శించిన మంత్రి తలసాని

అబిడ్స్: గోషామహల్ చాక్నావాడి నాలా నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. ఇటీవల కుంగిపోయిన నాలా నిర్మాణ పనులను మంత్రి తలసాని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల రోజుల్లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అఫ్జల్‌సాగర్ నుంచి గౌలిగూడ మూసీ వరకు ఉన్న ఈ నాలా నిర్మాణ పనులు, మరమ్మతులు వేగంగా జరుగుతున్నాయి. గోషామహల్ నియోజకవర్గంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు నందకిశోర్ వ్యాస్ బిలాల్, ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్, ఆల పురుషోత్తమ్‌రావు, ఆర్‌వీ మహేందర్‌కుమార్, సురేష్‌ముదిరాజ్, పప్పుమాత్రే, ధోని, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఆనంద్‌సింగ్, జయశంకర్, జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

పేదలకు వరం 'కంటి వెలుగు'



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన నందకిశోర్ వ్యాస్ బిలాల్, పరమేశ్వరీసింగ్ లోధ్

అబిడ్స్: కంటి వెలుగు పథకం దేశానికి దిక్సూచి వంటిదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నందకిశోర్‌వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలు మన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కంటి వెలుగు కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని బస్తీలు, మురికివాడల్లో పేదలకు కంటి వెలుగు వరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, మందులు పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీసింగ్ లోధ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం

ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గంలో ఎలాంటి వివక్ష లేకుండా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. టోలిచౌకి, గోల్కొండ, నానల్‌నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ, వరద నీటి పైప్‌లైన్ పనులను ప్రజలకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భారీ పైపులు వేసేందుకు చేపడుతున్న తవ్వకాల సమయంలో తాగునీటి పైప్‌లైన్లు దెబ్బతినకుండా చూడాలన్నారు. రేషంబాగ్, రిసాల బజార్‌తో పాటు గోల్కొండ విజన్‌లోని అహ్మద్‌నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. మజ్లిస్ నాయకులు హారూన్ ఫరాన్, జలమండలి డీజీఎం ఖాజా జౌహర్ అలీ, బజరుద్దీన్, మీర్జా ఎక్బాల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



మాసబ్‌ట్యాంక్ జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ ఎస్.కవితాదరియానిరావు, రిజిస్ట్రార్ కొడాలి సుందర్‌కుమార్ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

– విజయనగర్‌కాలనీ

ప్రకృతి, సైన్స్‌కు విడదీయలేని బంధం



ఆచార్య వై.రెడ్డి శ్యామలకు ప్రశంసాపత్రం అందజేస్తున్న విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకుడు రమేష్

నాంపల్లి: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో బుధవారం 'ఉమెన్ ఇన్ సైన్స్' అంశంపై సదస్సు నిర్వహించారు. ఉస్మానియా మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతిభ లక్ష్మి, ప్రజాకవి జయరాజు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకుడు రమేష్, తెలుగు వర్సిటీ అకడమిక్ డీన్ ఆచార్య రెడ్డి శ్యామల అతిథులుగా హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకుడు రమేష్ మాట్లాడుతూ.. మహిళల్లో మూఢ నమ్మకాలు పెరుగుతున్నాయని, దీనికి ప్రధాన కారణం విద్యను మధ్యలోనే ఆపేసి యుక్త వయస్సు రాకుండానే వివాహాలు చేసుకోవడమే అన్నారు. ప్రజాకవి జయరాజ్ మాట్లాడుతూ.. ప్రకృతికి, సైన్స్‌కి విడదీయలేని బంధం ఉందని, ప్రకృతిలో జరిగే ప్రతి విషయాన్ని మానవుడు అధ్యయనం చేస్తూ దానిని సైన్స్‌గా మార్చాడన్నారు. అలాంటి ప్రకృతిని మనిషి అవసరాల కోసం కలుషితం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆచార్య వై.రెడ్డి శ్యామల మాట్లాడుతూ.. మహిళా లోకాన్ని చైతన్యపర్చేందుకు సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదపడతాయన్నారు.

ఉద్యోగులకు అండగా టీఎన్జీఓ యూనియన్



అబిడ్స్: హైదరాబాద్ టీఎన్జీఓ యూనియన్ ఎల్లప్పుడూ ఉద్యోగులకు అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. అమెరికాలోని అర్జెంటీనా మౌంట్(పర్వతారోహణ)కు ఎంపికైన పౌర సంబంధాల శాఖ ఉద్యోగి వేముల నితిన్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యోగి 18 రోజుల పాటు అమెరికాలో జరిగే పర్వతారోహణ శిబిరానికి ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటూ అన్ని విధాలా సహకారం అందిస్తుందన్నారు. హైదరాబాద్ జిల్లాలోని ఉద్యోగుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి టీఎన్జీఓ యూనియన్ ముందుంటుందన్నారు.

విరాళం



సంస్థ ప్రతినిధులను అభినందిస్తున్న డాక్టర్ నాగేందర్

అఫ్జల్‌గంజ్: రోగుల వైద్యానికి అవసరమైన వస్తువులను విరాళంగా అందించేందుకు ముందుకు వచ్చిన విజయ ట్రస్ట్ సంస్థ ప్రతినిధులను అభినందిస్తున్నానని ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ వీరారెడ్డి సూపరింటెండెంట్‌ను కలిసి కార్డియాలజీ విభాగం క్యాత్‌ల్యాబ్‌లో ఉపయోగించే డిస్పోజబుల్ వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ ఇమాముద్దీన్, ఆర్ఎంఓ డాక్టర్ సాయిశోభ తదితరులు పాల్గొన్నారు.

బాలికల పట్ల వివక్షను రూపుమాపాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న రజిత

గన్‌ఫౌండ్రీ: బాలికల పట్ల వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని పలువురు వక్తలు అన్నారు. బుధవారం గన్‌ఫౌండ్రీలోని మహబూబియా బాలికల జూనియర్ కళాశాల ఎదుట రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఈఓ సురేష్, సీఈఓ రజిత మాట్లాడుతూ.. బాల్య వివాహాలు, బాల కార్మికత నుంచి చిన్నారులకు విముక్తి కల్పించేందుకు తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకుని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎన్జీఓ సంస్థ ప్రతినిధులు కె.రాధిక, సరిత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణమ్మ కళాశాలలో 'టాయ్ కా థాన్'



టాయ్ కా థాన్‌లో పాల్గొన్న విద్యార్థినులు

గోల్కొండ: ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా షేక్‌పేట్‌లోని జి.నారాయణమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం టాయికా థాన్ నిర్వహించారు. కళాశాల ఐ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీటెక్, ఎంటెక్ విద్యార్థినులు పాల్గొన్నారు. టాయ్ గేమ్స్ కాన్సెప్ట్‌తో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మైథాలజీ, చరిత్ర, టెక్నాలజీ తదితర విషయాలపై టాయికా థాన్ నిర్వహించామని జీఎన్ఐటీఎస్ ఇంక్యుబేషన్ హెడ్ శకుంతల కాసరగడ్డ తెలిపారు. భారతీయ సంస్కృతికి అద్దం పట్టే ట్రెడిషనల్ టాయ్స్ రీడిజైనింగ్ చేయడంతో పాటు ఈ విభాగం ద్వారా గణితం, సైన్స్ తదితర రంగాల్లో బోధనకు వీలుగా అభివృద్ధి చేయడమే టాయ్ కా థాన్ లక్ష్యమని ఆమె అన్నారు. కళాశాల ఈఈఈ డాక్టర్ ఎన్. మల్లారెడ్డి, సివిల్ హెడ్ రామ్మోహన్ రెడ్డి, ఐసెల్ కో–ఆర్డినేటర్ ఎస్.రాం చరణ్, డి.మాలినిదేవి పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయలో పెయింటింగ్ పోటీలు



సాక్షి, సిటీబ్యూరో: పరీక్షా పే చర్చలో భాగంగా నానల్‌నగర్‌లోని గోల్కొండ కేంద్రీయ విద్యాలయ–2లో విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. నగరంలోని వివిధ కేంద్రీయ విద్యాలయాలు, సీబీఎస్ఈ స్కూళ్లకు చెందిన దాదాపు 100 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఉత్తమ పెయింటింగ్‌లకు ప్రిన్సిపాల్ జయ పి రాజప్పన్ బహుమతులు అందజేశారు.

రవీంద్రభారతిలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు



గోల్కొండ: వివిధ వేషధారణలతో చిన్నారులు అలరించారు. బుధవారం మురాద్‌నగర్ రవీంద్రభారతి పాఠశాలలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు వివరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి పేర్కొన్నారు. డీన్ ప్రియమణి, ఇన్‌చార్జ్ నస్రీన్ ఫాతిమాతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజయనగర్‌కాలనీలో..

విజయనగర్‌కాలనీ: విజయనగర్‌కాలనీ రవీంద్రభారతి పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఝాన్సీ లక్ష్మీబాయి, రాణీ రుద్రమదేవి, భగత్‌సింగ్, ఆర్మీ సోల్జర్స్, భారతమాత తదితర వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రవీంద్రభారతి విద్యా సంస్థల మెహిదీపట్నం జోన్ డీన్ ప్రియామనీష్ బహుమతులు అందజేశారు.





తెలంగాణ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫండ్‌కు ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ ఉద్యోగులు రూ.33,78,200 అందజేశారు. ఈ మేరకు ఎస్బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ అమిత్ జింగ్రాన్ రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర రాజన్‌కు చెక్కు అందజేశారు.

29న ఘంటసాల సంగీత విభావరి

లిబర్టీ: గాన గాంధర్వుడు ఘంటసాల సంగీత విభావరిని ఈనెల 29న కొండాపూర్‌లో ఆదిలీలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఆదినారాయణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 29న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పలువురు గాయకులు సంగీత విభావరిలో పాల్గొని ఘంటసాలకు అంజలి ఘటిస్తారన్నారు.





సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9010221230
9010463222
9553955684